క్లుప్తంగా

మంత్రికి ధన్యవాదాలు

టేక్మాల్(మెదక్): మండలంలోని ఎల్లుపేటలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ఎంపీటీసీల ఫోరం జిల్లా ఉపాధ్యాక్షురాలు నిమ్మ వాణిరమేశ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వెనకబడిన ప్రాంత అభివృద్ధికి మంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. ఇందులో ఎంపీపీ చింత స్వప్నరవి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు యూసుఫ్, వైస్ ఎంపీపీ మంజుల రాజుగౌడ్, మండల కోఆప్షన్ సభ్యులు మజహర్, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఆయా శాఖల అధికారులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా హనుమాన్ శోభాయాత్ర



శోభాయాత్రలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

రామాయంపేట(మెదక్): పట్టణంలో హనుమాన్ భక్తులతో పాటు అయ్యప్ప సేవా సమితి భక్తులు మంగళవారం హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. ఇందులో భాగంగా కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి హాజరయ్యారు. శోభాయాత్రలో శ్రీరామునితో పాటు హనుమాన్ విగ్రహాలను ట్రాక్టర్‌లో ఊరేగించారు. అనంతరం పలువురు కామారెడ్డి ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, గురుస్వామి లాలాగౌడ్ వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు పబ్బా సత్యనారాయణ, ప్రతినిధులు పాల్గొన్నారు.

తూప్రాన్‌లో వ్యక్తి అదృశ్యం



సిద్ధిరాంరెడ్డి

తూప్రాన్: వ్యక్తి అదృశ్యమైన సంఘటన పట్టణ కేంద్రంలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. ఎస్‌ఐ శివానందం తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన కావేరిగారి సిద్ధిరాంరెడ్డి(54) అనే వ్యక్తి ఈ నెల 24న ఆదివారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుందని భార్య సరిత ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్‌ఐ తెలిపారు.

నేచర్ ఐకాన్ యూత్ నూతన కమిటీ ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులు

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కూచారం గ్రామానికి చెందిన నేచర్ ఐకాన్ యూత్ నూతన కమిటీని మంగళవారం గ్రామ గ్రంథాలయం వద్ద ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్యాంప్రసాద్, ఉపాధ్యక్షులుగా స్వామి, కార్యదర్శిగా సాయికిరణ్, క్యాషియర్‌గా సాయితేజ, పబ్లిషర్స్‌గా రాజు, సీహెచ్ నవీన్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కార్యవర్గం మాట్లాడుతూ.. గ్రామంలో ప్రతీవారం స్వచ్ఛ భారత్‌ను కొనసాగిస్తూ, గ్రామాభివృద్ధిలో తమ వంతు కృషి చేస్తామన్నారు.

సామూహిక సత్యనారాయణ వ్రతాలు



సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఆచరిస్తున్న భక్తులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): టీటీడీ వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని చండూర్ గ్రామంలోని హనుమాన్ ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. మంగళవారం దత్త జయంతి పురస్కరించుకొని, వేద పండితులు గోమాతకు పూజలు చేసి, వ్రతాలు చేశారు. ఈ సందర్భంగా టీటీడీ సభ్యులు మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని, భక్తితోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. కార్యక్రమంలో రామలింగేశ్వర ఆలయ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

సన్మానం



ఎమ్మెల్యే సునీతారెడ్డిని సన్మానిస్తున్న రిటైర్డ్ ఉద్యోగ సంఘం నాయకులు

నర్సాపూర్: ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డిని మంగళవారం సన్మానించారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, సభ్యులు వెంకటేశ్వర్లు, ప్రకాష్ తదితరులు సునీతారెడ్డిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

ప్రజాపాలనపై అవగాహన



నర్సాపూర్‌లో మాట్లాడుతున్న కమిషనర్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు

రామాయంపేట(మెదక్): ఈనెల 28 నుంచి జనవరి 6 వరకు నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకరంగా తీసుకొని విజయవంతం చేయాలని ఎంపీడీఓ ఉమాదేవి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామాల కార్యదర్శులకు ఎంపీపీ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.

దరఖాస్తులు తీసుకునేందుకు గ్రామసభలు

నర్సాపూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమంలో ఆరు గ్యారంటీల పథకాలకు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు తీసుకునేందుకు వార్డుల వారీగా వార్డుసభలు ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని అమలు చేసేందుకు వార్డు సభల నిర్వహణ కోసం సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలోని 15 వార్డుల్లో వార్డు సభలు ఏర్పాటు చేస్తామన్నారు. డిప్యూటీ తహసీల్దార్ మహేశ్ మాట్లాడుతూ.. 28 నుంచి వార్డు సభలు చేపడుతామని అన్నారు. పట్టణంలోని 28న ఒకటి, రెండు వార్డుల్లో , 29న 3, 4 వార్డుల్లో, 5, 6 వార్డుల్లో 30న, 7, 8 వార్డుల్లో జనవరి 2న, 9,10 వార్డుల్లో జనవరి 3నదు వార్డు సభలు ఏర్పాటు చేస్తామని వెంకట్‌గోపాల్ తెలిపారు. 11, 12 వార్డుల్లో 4న, 13, 14 వార్డుల్లో జనవరి 5న, 14వ వార్డులో జనవరి 6న వార్డు సభ ఏర్పాటు చేస్తామని వివరించారు. కాగా ప్రభుత్వం అమలు చేయనున్న మహాలక్ష్మి, రైతు భరోసా పథకం, గృహ జ్యోతి పథకం, ఇందిరమ్మ ఇళ్ల పథకం, చేయూత పథకం కింద లబ్ధిపొందాలనుకునే వ్యక్తులు దరఖాస్తు ఫారాలు నింపి తమకు అందజేయాలని కోరారు. సన్నాహక సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నయిమోద్దీన్, కౌన్సిలర్లు, యాదగిరి, రాంచందర్, బుచ్చేష్‌యాదవ్, రాజేందర్ తదితరులతో పాటు అంగన్‌వాడీ కార్యకర్తలు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

నిజాంపేట(మెదక్): మండలంలోని వివిధ అధికారులకు ప్రజాపాలనపై అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జగదీశ్వర్ చారి, ఎంపీపీ సిద్ధరాములు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్రంగా దరఖాస్తులు స్వీకరించాలి

శివ్వంపేట(నర్సాపూర్): ప్రజా పాలనలో ప్రజల నుంచి సమగ్రంగా దరఖాస్తులు స్వీకరించాలని ఎంపీడీఓ భారతి, తహసీల్దార్ శ్రీనివాస్‌చారి అన్నారు. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, అధికారులకు ప్రజాపాలన గ్రామసదస్సులపై తూప్రాన్ ఆర్డీఓ జయచంద్రారెడ్డి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జుమ్లానాయక్, ఎంపీపీ శ్రీనివాస్, జెడ్పీటీసీ శ్రీనివాస్, తహసీల్దార్ గియాసున్నీసాబేగం, ఎంపీఓ హన్మంతరావు, ఆయా గ్రామాల సర్పంచ్ ఎంపీటీసీలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన సమావేశంలో ఎంపీడీఓ గణేశ్‌రెడ్డి, ఏఓ శ్వేతా కుమారి, ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.



రామాయంపేటలో మాట్లాడుతున్న ఎంపీడీఓ ఉమాదేవి



శివ్వంపేటలో..



టేక్మాల్‌లో ..

టేక్మాల్(మెదక్): మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో ఎంపీడీఓ రియాజొద్దీన్, తహసీల్దార్ కృష్ణ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, అధికారులకు ప్రజాపాలనపై అవగాహన కల్పించారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల ప్రత్యేక అధికారి నర్సింలు ఆధ్వర్యంలో ప్రజాపాలన గ్రామ సభలపై ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశం ఉన్నట్లు ఎంపీడీఓ యాదగిరిరెడ్డి తెలిపారు.

సమన్వయంతో పని చేయాలి



వెల్దుర్తిలో మాట్లాడుతున్న ఎంపీపీ స్వరూపరెడ్డి

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని ఎంపీపీ స్వరూపరెడ్డి, ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ, తహసీల్దార్‌లు తులసీరాం, జ్ఞానజ్యోతిలు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలనపై అధికారులు, ప్రజాప్రతినిధులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, ఎంపీఓ విఘ్నేశ్వర్, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి

పాపన్నపేట(మెదక్): మండల కేంద్రంలో ప్రజాపాలనపై అవగాహన కల్పించిన వారిలో ఎంపీపీ చందన ప్రశాంత్‌రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల కేంద్రంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని జిల్లా సీపీఓ, మండల ప్రత్యేకాధికారి కృష్ణయ్య అన్నారు. చిలప్‌చెడ్ ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ వినోదరెడ్డి, ఆధ్వర్యంలో తహసీల్దార్ ముసాద్దిక్, ఎంపీడీఓ శశిప్రభ సమక్షంలో ప్రజాపాలనపై అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

తూప్రాన్: ప్రజాపాలన కార్యక్రమాన్ని ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సమావేశం నిర్వహించారు. సమావేశంలో మున్సిపల కమిషనర్ ఖాజామోహినొద్దీన్, తహసీల్దార్ విజయలక్ష్మి, ఆర్డీఓ జయచందర్‌రెడ్డి ఉన్నారు.



తూప్రాన్: మాట్లాడుతున్న వైస్ చైర్మన్ శ్రీనివాస్

చిన్నశంకరంపేట(మెదక్): ప్రజాపాలన గ్రామసభలో గ్రామంలోని ప్రతీ ఒక్కరి దరఖాస్తును స్వీకరించాలని ఎంపీపీ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి కోరారు. చిన్నశంకరంపేట మండల ఎంపీపీ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులకు ప్రజాపాలన గ్రామసభలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి విజయశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, ఎంపీఓ గిరిధర్‌రెడ్డి, సర్పంచ్‌లు రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మీనా, దయానంద్, జ్యోతి, ఎంపీటీసీలు రాణి పాల్గొన్నారు.



పాపన్నపేట(మెదక్): మాట్లాడుతున్న ఎంపీపీ

చిన్నశంకరంపేట(మెదక్): ప్రజాపాలనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని నార్సింగి ఎంపీపీ సబిత, జెడ్పీటీసీ కృష్ణారెడ్డి కోరారు. నార్సింగి మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. తహసీల్దార్ షేక్ కరీం, వ్యవసాయ అధికారి యాదగిరి ప్రజాపాలన గ్రామసభల నిర్వహణపై అధికారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుజాత, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కేవల్ కిషన్ సేవలు మరువలేనివి



నర్సాపూర్‌లో కేవల్ కిషన్ చిత్రపటం ఎదుట నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

నర్సాపూర్: పేద ప్రజల కోసం కేవల్ కిషన్ తన జీవితాన్ని అంకితం చేశారని, ఆయన సేవలు మరువలేనివని సీపీఎం డివిజన్ కార్యదర్శి నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం కిషన్ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆయన సేవలను గుర్తు చేశారు. పేద ప్రజలకు అండగా ఉంటూ పోరాటాలు చేసి భూస్వాముల నుంచి భూములను పేదలకు పంచిపెట్టిన ఘనత ఆయనదని అన్నారు. అంటరానితనం నిర్మూలన కోసం, పేద ప్రజల సమస్యలపై పోరాటాలు చేశారని చెప్పారు. కేవల్ కిషన్ ఆశయాల సాధన కోసం అందరం పోరాడాల్సిన అవసరం ఉందని వివరించారు. నివాళులర్పించిన వారిలో పార్టీ నాయకులు భీమయ్య, రాములు, బాలరాజు, సత్యనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): కేవల్ కిషన్‌ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేశం అన్నారు. మంగళవారం కామ్రెడ్ కేవల్ కిషన్ స్వగ్రామమైన చిన్నశంకరంపేట మండలంలోని టీ.మందాపూర్‌లో ఆయన విగ్రహానికి సర్పంచ్ భిక్షపతిగౌడ్‌తో కలిసి పూలమాలలువేసి నివాళులర్పించారు. గ్రామస్తులు పాల్గొన్నారు.



కొల్చారంలో..

రామాయంపేట(మెదక్): రామాయంపేటలో కేవల్ కిషన్ వర్ధంతిని నిర్వహించిన వారిలో ముదిరాజ్ సంఘం సభ్యులు, సంఘం ప్రతినిధులు గంగారాంలు, గంగాధర్, రమాకాంత్, భూమ మల్లేశం, సామల స్వామి, నరేశ్, సందీప్ పాల్గొన్నారు.

కేవల్ కిషన్ ఆశయ బాటలో సీపీఎం

కొల్చారం(నర్సాపూర్): కేవల్ కిషన్ పోరాట స్ఫూర్తితో సీపీఎం పార్టీ పోరాటాలు నిర్వహిస్తుందని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి నర్సమ్మ అన్నారు. మండల కేంద్రంలో కేవల్ కిషన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాజు,హమాలీ యూనియన్ అధ్యక్షుడు కిష్టయ్య, సత్యయ్య తదితరులు పాల్గొన్నారు.



రామాయంపేటలో..



చిన్నశంకరంపేట టీ.మాందాపూర్‌లో..

ముగిసిన నల్లపోచమ్మ జాతర

నర్సాపూర్ రూరల్: మండలంలోని అచ్చంపేట గ్రామంలో జరుగుతున్న సీతాలమ్మ, నల్లపోచమ్మ, ముత్యాలమ్మ జాతర మంగళవారం ముగిసింది. ఉత్సవాల్లో భాగంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి పాల్గొని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అచ్చంపేట మాజీ సర్పంచ్ భిక్షపతి సునీతారెడ్డితో 51 కొబ్బరి కాయలు కొట్టించి మొక్కు తీర్చుకున్నాడు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు సత్యంగౌడ్, సుధాకర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు సంగీత, ఆంజనేయులు, సేనాధిపతి, లావణ్య, రవి వెంకటేష్ గౌడ్, అచ్చంపేట గ్రామస్తులు పాల్గొన్నారు.



నల్లపోచమ్మను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

ఈకేవైసీ కోసం జనం బారులు

నర్సాపూర్: గ్యాస్ వినియోగదారులు ఈకేవైసీ చేయించుకునేందుకు నర్సాపూర్‌లోని హెచ్‌పీ గ్యాస్ డీలరు కార్యాలయం వద్ద బారులు తీరారు గ్యాస్ వినియోగదారులు తమ ధంబ్‌ను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేందుకు గ్యాస్ డీలర్ల కార్యాలయానికి వస్తున్న విషయం తెలిసిందే. కాగా మంగళవారం సైతం ఆయా గ్రామాల వినియోగదారులు ఈకేవైసీ కోసం బారులు తీరారు.

ఘనంగా పడిపూజ మహోత్సవం



పూజ చేస్తున్న అయ్యప్ప స్వాములు



పెద్దశంకరంపేట్‌లో అయ్యప్ప మహా పడిపూజ

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో అయ్యప్ప పడిపూజ మహోత్సవం మంగళవారం కోదండరామస్వామి ఆలయంలో గురుస్వాములు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దీంతో అయ్యప్పస్వామి కీర్తనలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. అనంతరం వేద పండితుడు, గురుస్వామి శాస్త్రుల వామనశర్మ ఇరుముడి పూజ చేశారు. అనంతరం స్వాములు శబరిమల యాత్రకు బయలుదేరి వెళ్లారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో గురుస్వామి రామచంద్రాచారి ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. రంగురంగుల విద్యుత్ దీపాలతో ఏర్పాటు చేసిన మంటపంలో వినాయకుడు, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప విగ్రహాలను ప్రతిష్టించి ధూప దీప నైవేద్యాలు సమర్పించి, అయ్యప్ప పడిపూజను చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు మురళి పంతులు, పరంధాం, రామ్మూర్తి, సుధీర్, సురేంద్ర, రాజు, సాయిరాం గురుస్వాములతో పాటు అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బగలాముఖీ ఆలయంలో భక్తుల సందడి





ఆలయంలో భక్తులు, ప్రత్యేక అలంకరణలో బగలాముఖీ అమ్మవారు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో కొలువైన బగలాముఖీ శక్తిపీఠానికి పౌర్ణమి మంగళవారం సందర్భంగా భక్తులు పోటెత్తారు. వేద పండితుడు, బగలాముఖీ ఉపాసకుడు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, హోమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. హైకోర్టు న్యాయవాది శివకుమార్‌గౌడ్ , ఆలయ స్థలదాత పబ్బ స్వరూపరమేశ్‌గుప్తా, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచ్ పద్మ, ప్రముఖులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో దత్తాత్రేయ జయంతి



శివ్వంపేటలో పూజలు చేస్తున్న పండితులు



తూప్రాన్: వెంకటాపూర్(పీటీ)లో ప్రసాదం అందిస్తున్న సోమయాజుల రవీంద్రశర్మ



చేగుంట(తూప్రాన్): కర్నాల్‌పల్లిలో ..

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని గూడూర్ గ్రామంలో కొలువైన శ్రీ గురుపీఠంలో మంగళవారం దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పండితుడు వేంకటేశ్వరశర్మ శ్రీ గురుపాదుక పూజ, అర్చన, అభిషేకం, తదితర కార్యక్రమాలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో గురుపీఠం వ్యవస్థాపకులు శివకుమార్‌గౌడ్, అర్చకుడు సంతోష్‌శర్మ, శ్రీనివాస్‌రావు తదితరులు ఉన్నారు.

తూప్రాన్: పట్టణంలో దత్తాత్రేయస్వామి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో బాలాంజనేయ స్వామి ఆలయం, వెంకటాపురం (పీటీ), గీతామందిరం, సాయిబాబా ట్రస్ట్‌లో దత్తా జయంతిని ఘనంగా నిర్వహించారు.

టేక్మాల్(మెదక్): మండలంలోని పల్వంచ గ్రామంలోని మాణిక్య ప్రభు దేవాలయం వద్ద దత్త జయంతిని నిర్వహించారు.

చేగుంట(తూప్రాన్): మండలంలోని కర్నాల్‌పల్లి సాయిబాబా ఆలయంలో దత్త జయంతి సందర్భంగా దత్తాత్రేయుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారికి పల్లకీసేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

రంగంపేట ఆశ్రమంలో..

కొల్చారం (నర్సాపూర్): మండలంలోని రంగంపేట ఆశ్రమంలో మాధవానంధ సరస్వతీ స్వామి ఆధ్వర్యంలో దత్త జయంతిని నిర్వహించారు.



చిన్నశంకరంపేటలో హోమం చేస్తున్న జ్ఞానేశ్వర్



టేక్మాల్(మెదక్): పల్వంచలో ..



కొల్చారం(నర్సాపూర్): రంగంపేట ఆశ్రమంలో..



పెద్దశంకరంపేటలో ..

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని అనంత పద్మనాభ స్వామి గుట్టపై దత్త జయంతి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయస్వామి, అనంత పద్మనాభ స్వామి, గణపతి ఆలయాల్లో పూజలు నిర్వహించారు. ఆశ్రమ అచల బోధనంద భూమినాథం మహారాజ్ విగ్రహ ఆరాధన నిర్వహించారు. భక్తులు స్వామివారి పాదుక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల వేదమంత్రోచ్చరణల మధ్య జ్ఞానేశ్వర్ మహారాజ్ హోమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, ఆలయ కమిటీ సభ్యులు జాల శ్యామ్, శివుడు, దత్తు తదితరులున్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలో మాణిక్య ప్రభు, సంతోషిమాత ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.